క్లుప్తంగా

ప్రశాంత పోలింగ్‌కు కృషి

జనరల్ అబ్జర్వర్ చంద్రకాంత్ కే దాంగే



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చంద్రకాంత్

కేశంపేట: పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలని షాద్‌నగర్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి చంద్రకాంత్ కే దాంగే ఆదేశించారు. మండల పరిధిలోని కొత్తపేట, సంతాపూర్, కేశంపేట, నిర్దవెల్లి, కొండారెడ్డిపల్లి, తొమ్మిదిరేకుల గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి.. మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం తొమ్మిదిరేకుల గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సందర్శించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజంఅలీ, ఆర్‌ఐ నివేదిత, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలి

బీఎస్పీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్



అబ్జర్వర్‌కు బోగస్ ఓట్ల ఆధారాలను చూపుతున్న శ్రీనివాస్

కేశంపేట: బోగస్ ఓట్లను తొలగించాలని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని బీఎస్పీ మండల అధ్యక్షుడు సొంటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కాకునూర్ గ్రామంలో అధికార పార్టీ నాయకుల అండతో అధికారులు మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని ఓటర్లను గ్రామంలో చేర్చారని ఆరోపించారు. ఇదే విషయమై గతంలో తహసీల్దార్ అజీంఅలీకి గడువులోగా ఆధారాలతో సహ ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. సోమవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలనకు వచ్చిన ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్ కే దాంగేకు గ్రామస్తులతో కలిసి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

బీఆర్‌ఎస్ విజయం ఖాయం

కొత్తూరు: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందుతాడని ఆ పార్టీ మండల నాయకులు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు కొత్తూరు నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అంజయ్యయాదవ్ చేసిన అభివృద్ధి పనులే ఆయనను తిరిగి గెలిపిస్తాయన్నారు. ప్రతిపక్ష నాయకులు కేవలం తమ ఉనికిని చాటుకోవడానికే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌యాదవ్, శ్రీను, శ్రీనివాస్, రవినాయక్, సోమ్లు, నర్సింహ్మాగౌడ్, రాజేందర్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

నాణ్యమైన నిర్మాణాలకు రారాజు భారతి సిమెంట్



బీమా బాండ్లను అందజేస్తున్న నితీష్‌యాదవ్

చేవెళ్ల: నాణ్యమైన నిర్మాణాలకు రారాజుగా భారతి సిమెంట్‌కు పేరుందని ఆ సంస్థ సీనియర్ టెక్నికల్ ఇంజనీర్ నితీష్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం శ్రీలక్ష్మి ట్రేడర్స్ వద్ద తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారతి సిమెంట్ సాంకేతిక ప్రమాణాలను వివరించారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణం చాలా వేగవంతంగా పూర్తవుతుందన్నారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తారన్నారు. వినియోగదారులకు స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన సంస్థ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయ పడుతారని చెప్పారు. భారతి సిమెంట్ సర్వీస్ చాలా ఫాస్ట్‌గా ఉంటుందని తెలి పారు. యాదాద్రి లాంటి పెద్ద నిర్మాణాలకు భారతి సిమెంట్ వాడకం చాలా గర్వకారణమని అన్నారు. అనంతరం 60 మంది తాపీ మేస్త్రీలకు లక్ష రూపాయల ప్రమాద బీమా పత్రాలను సంస్థ తరఫున అందజేశారు. కార్యక్రమంలో డీలర్ సందీప్‌రెడ్డి, సీనియర్ మార్కె టింగ్ అధికారి వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రచారం

చేవెళ్ల: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ (నేడు) మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు మండలపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఉప సర్పంచ్ టేకుపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజున మండలకేంద్రంలో ఉదయం నుంచి ప్రచారం ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



శంకర్‌పల్లి: మరకత శివలింగానికి పూజలు చేస్తున్న చైర్‌పర్సన్ దంపతులు



లోటస్ టెంపుల్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



చేవెళ్లలోని వేంకటేశ్వరస్వామి పుష్కరిణిలో..



చేవెళ్ల: కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు



మొయినాబాద్: మండలంలోని రెడ్డిపల్లిలో కార్తీక దీపారాధన

కార్తీక దీపారాధన

కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం శివాలయాల్లో కార్తీక దీపారాధన చేపట్టారు. షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు కిటకిటలాడారు. కార్తీక పౌర్ణమి సోమవారం రావడం ఎంతో విశిష్టం. కార్తీక మాసంలో శివుడికి దీపారాధన చేస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

- ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త జైపాల్‌రెడ్డి
- గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం



మొయినాబాద్‌రూరల్: ప్రచారాన్ని చేస్తున్న జైపాల్‌రెడ్డి తదితరులు

మొయినాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ అవినీతి పాలనను అంతం చేసేందుకు ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అజీజ్‌నగర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో గ్రామ అధ్యక్షుడు ఏనుగు మైపాల్‌రెడ్డి, కొత్త జైపాల్‌రెడ్డి పాల్గొని గడపగడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేసుకుందామన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. పదేళ్లుగా అధికార పార్టీ దోచుకునుడే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఓడిపోతామనే భయంతో అధికార బీఆర్‌ఎస్ కాంగ్రెస్ అభ్యర్థిపై తప్పుడు సమాచారం చేస్తున్నారని ఆరోపించారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, శ్రీశైలం, మైపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సాయి, సన్నీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

శంకర్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీంభరత్ సతీమణి జ్యోతి అన్నారు. సోమవారం మోకిల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందని, దానిని అంతం చేసేందుకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మోకిల పీఏసీఎస్ చైర్మన్ గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొంగ్ర సత్యం, నాయకులు ఆదామ్, శేఖర్, భిక్షపతి, శ్రీనివాస్ యాదయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



జ్యోతిని సన్మానిస్తున్న పార్టీ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

మొయినాబాద్: మండలంలోని చందానగర్, చిలుకూరు గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం చందానగర్‌లో మాజీ ఎంపీటీసీ గణేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన కిష్టాపురం మహేందర్, చిలుకూరు గ్రామానికి చెందిన తుమ్మలూరు అంజయ్య కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్, టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పురాణం వీరభద్రస్వామి, మాజీ ఎంపీటీసీలు కుమార్, నాయకులు మక్బుల్, జొన్నాడ రాజు, రాజుగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

నందిగామ: అవినీతి బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ పిలుపు నిచ్చారు. మండలంలోని మోత్కులగూడ, ఈదులపల్లి, చేగూరు, వెంకమ్మగూడ, బుగ్గోనిగూడ, బండోనిగూడ, నర్సప్పగూడ తదితర గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన బీఆర్‌ఎస్‌కు ఓటుతో బుద్ధి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్‌ను ఓడించాలన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ప్రియాంక, కేశంపేట జెడ్పీటీసీ విశాల, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్‌గౌడ్, మాజీ సర్పంచులు మాణేమ్మ, కృష్ణయ్య, నాయకులు శ్రీశైలం, బాల్‌రాజ్, పసుల బుచ్చయ్య పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే 'కారు'కు ఓటేయండి

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న కాలె



సభలో మాట్లాడుతున్న అంజయ్య యాదవ్

షాద్‌నగర్/షాద్‌నగర్‌రూరల్/చేవెళ్ల: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి పూచీనాదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. సోమవారం ప్రచారంలో భాగంగా షాద్‌నగర్, చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్‌ల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన హాజరయ్యారు. మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యేలకు అవకాశం కల్పిస్తే నిర్వహించే అభివృద్ధి పనులను వివరించారు. సభ సక్సెస్ అవ్వడంతో గులాబీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చింది.

తాగు, సాగు నీరందించిన ఘనత కేసీఆర్‌దే: అంజయ్యయాదవ్

పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. నియోజకవర్గానికి తాగు, సాగు నీరందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే భేతి సుభాష్, మాజీ ఎమ్మెల్యేలు ఇందిర, భీష్వ కిష్టయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్, ఎంపీపీ ఖాజాఇద్రీస్‌అహ్మద్, మున్సిపల్ చైర్మన్‌లు నరేందర్, లావణ్య, వైస్ చైర్మన్ ఎంఎస్.నటరాజ్, జెడ్పీటీసీ శ్రీలత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కవిత, నాయకులు రాజ్యలక్ష్మి, మంజులారెడ్డి, వాల్యానాయక్, ఎస్‌డీ.ఇబ్రహీం, విశ్వం, ప్రకాష్‌గౌడ్, నారాయణరెడ్డి, రాజావరప్రసాద్, లక్ష్మీనర్సింహారెడ్డి, సయ్యద్‌సాధిక్, కిషోర్, మంగులాల్‌నాయక్, రాంబాల్‌నాయక్, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దినేష్‌సాగర్, మధు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీఓ 111పై స్పష్టత ఇవ్వండి: కాలె యాదయ్య

ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు వర్తింపచేయాలని కోరారు. నియోజకవర్గాన్ని పట్టణానికి సమానంగా అభివృద్ధి చేయాలన్నారు. చేవెళ్ల, మొయినాబాద్ మండలాల్లోని ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న జీఓ 111ను తొలంగించినందుకు సంతోషంగా ఉందన్నారు. అయితే, ఈ తొలగింపుపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని వాటిపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, చేవెళ్ల, షాబాద్, మొయినాబాద్, శంకర్‌పల్లి, నవాబుపేట మండలాలకు చెందిన ఎంపీపీ, జెడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, ఎం.బాల్‌రాజ్, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డి, విజయలక్ష్మి, శ్రీకాంత్, జయమ్మ, భవాని, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్, నర్సింగ్‌రావు, అలీ, స్వప్న, పాపరావు, ప్రశాంత్‌గౌడ్, చంద్రశేఖర్, శివప్రసాద్, శేరి పెంటారెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం ప్రియులు అయోమయం

కొందుర్గు: వైన్‌షాపుల గడువు ఈ నెల 30తో ముగినుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్త షాపులు ప్రారంభమవుతాయి. కానీ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 29, 30 తేదీల్లో రెండు రోజులు వైన్ షాపులు తెరవొద్దని ఎన్నికల నియమావళి నిబంధనలు ఉన్నాయి. దీంతో 28వ తేదీ నుంచే వైన్‌షాపుల గడువు ముగియనుంది. ఈ క్రమంలో వైన్ షాపుల నిర్వాహకులు ఉన్న స్టాక్‌ను విక్రయించి షాపులో స్టాక్ నిల్వ లేకుండా చేసేందుకు తగు జాగ్రత్త పడుతున్నారు. దీంతో వైన్ షాపుల ముందు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా నాలుగు రోజులు మందు లేకుండా ఎలా గడపాలని మద్యం ప్రియులు ఆందోళనకు గురవుతున్నారు.



కొందుర్గులో నో స్టాక్ బోర్డు పెట్టిన నిర్వాహకులు

ఉన్నత విద్యతో బంగారు భవిష్యత్తు

డాక్టర్ అబ్దుల్ ఖరీం



అబ్దుల్ ఖరీంను సన్మానిస్తున్న సత్యనారాయణ తదితరులు

మొయినాబాద్‌రూరల్: ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని సైన్స్‌సెస్ ఆఫ్ వరల్డ్ అకాడమీ ప్రెసిడెంట్ డాక్టర్ క్వాద్రిషా అబ్దుల్ ఖరీం అన్నారు. మండలంలోని అజీజ్‌నగర్ సమీపంలోని కేఎల్ యూనివర్సిటీలో సోమవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నత విద్యను పూర్తి చేసిన వారికి 38 బంగారు పతకాలు, 41 రజత పతకాలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అబ్దుల్ ఖరీం పాల్గొని విద్యార్థులకు పట్టా సర్టిఫికెట్లు, బంగారు, రజత పతకాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా, సమాజం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్య అత్యంత శక్తివంతమైందని చెప్పారు. అలాగే, కేఎల్ యూనివర్సిటీ చాన్సలర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ సాధించిన విద్యార్థులు అకాడమిక్ ఎక్సలెన్స్‌కు ప్రతిభావంతులయ్యారని గుర్తు చేశారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ మాట్లాడుతూ.. ప్రపంచంలో ప్రభావంతమైన మార్పును లక్ష్యంగా ఎంచుకోవాలని సూచించారు. ధైర్యం, ఆవిష్కరణలతో పాటు అంకితభావం ఎంతో అవసరమని సూచించారు. అనంతరం అబ్దుల్ ఖరీంను సన్మానించారు. కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరిస్తే.. సేవ చేస్తాం

- చేవెళ్ల గడ్డపై విజయకేతనం ఎగరేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్, బీజేపీ అభ్యర్థి కేఎస్ రత్నం



పామెన భీంభరత్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి



కెఎస్. రత్నం, బీజేపీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి

చేవెళ్ల: చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పామెన భీంభరత్ తొలిసారి పోటీ చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బరిలో ఉన్నారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్‌కు ఉన్న బలమైన కేడర్‌తో భీంభరత్ ముందుకు వెళ్తున్నారు. మరో అవకాశం ఇవ్వాలని రత్నం కోరుతున్నారు. బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని చెబుతున్నారు. ఇద్దరు ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులతో వేర్వేరుగా 'సాక్షి' చేసిన ఇంటర్వ్యూ..

ప్రచారం ఎలా కొనసాగుతోంది?

భీంభరత్: బ్రహ్మాండంగా కొనసాగుతోంది. ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పడుతున్నారు. మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్‌పై అభిమానంతో నన్ను ఆదరిస్తున్నారు.

రత్నం: గ్రామాల్లో యువత ఎంతో ఉత్సాహంగా బీజేపీతో నడుస్తున్నారు. ప్రచారానికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత కలిసి వస్తుంది.

కుటుంబ, రాజకీయ నేపథ్యం ఏమిటి?

భీంభరత్: మా కుటుంబానికి రాజకీయ నేపథ్యం లేదు.. నేను స్వయంగా రాజకీయ నాయకుడిగా ఎదుగుతూ వచ్చా. సీపీఐ పార్టీలో, తెలంగాణ ఉద్యమంలో పనిచేశాను. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో పనిచేశా. ప్రజా ఉద్యమంలో పనిచేసిన అనుభవాలే నా రాజకీయ నేపథ్యం.

రత్నం: నేను స్వర్గీయ ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయ నాయకుడిగా ఎదిగా. టీడీపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. విద్యార్థి నాయకుడిగా, జెడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేశా.

ఎన్నికల్లో మీరిచ్చే హామీలు..?

భీంభరత్: ప్రజలు నన్ను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అందిస్తా. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. అందుబాటులో ఉండి సేవ చేస్తా.

రత్నం: నాకు అవకాశం కల్పిస్తే గతంలో చేసిన అభివృద్ధికి రెట్టింపు పనులు చేపడుతా. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటు, కార్పొరేట్ స్థాయి ఆస్పత్రుల నిర్మాణం, డోనేషన్లు లేకుండా ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు ఇప్పిస్తా. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు అందేలా చూస్తాను.

మీపై కూడా ఆరోపణలు, కేసులు ఉన్నాయి.? మీ సమాధానం?

భీంభరత్: అవును, నాపై కేసులు ఉన్నాయి.. ప్రజల కోసం ఉద్యమించినందుకు పెట్టిన కేసులే. ప్రజా సేవ చేసేందుకు అవేం అడ్డుకాదు.

రత్నం: నాపై చిన్నచిన్న కేసులు ఉన్నాయి. దోపిడీలు, దౌర్జన్యాలు కూడా నాకు తెలియదు. నా జీవితం మొత్తం ప్రజల కోసమే అంకితం చేశా.

మీరు గుర్తించిన సమస్యలు ఏమిటి.. ఎలా పరిష్కరిస్తారు?

భీంభరత్: ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా అన్ని సమస్యలు నాకు తెలుసు. జీఓ 111 తొలగించినట్లు చెబుతున్నారు కానీ పూర్తిగా తొలగిపోలేదు. దానిపై పోరాడుతా. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాల నిర్మాణానికి కృషి చేస్తా. చేవెళ్ల ఆస్పత్రిని 100 పడకలగా మారుస్తా.

రత్నం: నియోజవర్గానికి చెందిన వ్యక్తిగా నాకు ఇక్కడి సమస్యలన్నీ తెలుసు. ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా నేను చేసిన అభివృద్ధి పనులే తప్ప గ్రామాల్లో కొత్తగా చేసిన అభివృద్ధి ఏమి లేదు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా.

మీకు ఓటు ఎందుకు వేయాలి?

భీంభరత్: రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు, ఆరు గ్యారంటీలు అందుతాయని భరోసాతో ఓటు వేయాలి. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో చేసిందేమీ లేదు. నాకు ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.

రత్నం: స్వార్థ రాజకీయాలు నాకు తెలియదు. నా కుటుంబసభ్యులు రాజకీయాల్లోకిరారు. నేను ఉన్నంత వరకు చేవెళ్ల ప్రజలకు సేవ చేస్తాను. నాకు అవకాశం ఇస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా.

అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్.రత్నం



చేవెళ్ల: మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న రత్నం

చేవెళ్ల: బీసీలకు సముచిత న్యాయం కల్పిస్తున్న ఏకైక పార్టీ బీజేపీయేనని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్. రత్నం అన్నారు. సోమవారం మండలంలోని ఆలూరు, నాన్‌చేరు, ఖానాపూర్, రేగడిఘనాపూర్, దేవరాంపల్లి, అల్లవాడ, గుండాల, పలుగుట్ట, కందవాడ, నారాయణదాస్‌గూడ, చనువెళ్లి, ఇక్కారెడ్డిగూడ, పామెన గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని కాపాడే పార్టీ బీజేపీ అన్నారు. దేశంలో రాష్ట్రంలో ఒకే సర్కార్ ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. బీజేపీకి ఒక్క అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. గతంలో తాను ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధే ప్రస్తుతం కనిపిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు పాండురంగారెడ్డి, కృష్ణ, అనంత్‌రెడ్డి, శర్వలింగం, శ్రీపాల్‌రెడ్డి, క్రిష్ణగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, అభిలాష్, నవీన్, అశోక్ ఉన్నారు.